# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 259 (కాంప్లిమెంటరీ కాపీ) 4 - 6 - 2024 పేజీలు : 14 Digital Edition


## నేటి ఫలితాలతో

# ఉత్కంఠకు తెర

- తేలనున్న ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు
- ఇండియా కూటమి బలం ఎంతో వెల్లడి
- దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టు



లో

## ఓట్ల లెక్కింపు సమయంలో

# అప్రమత్తం

## - పార్టీ కేడర్‌కు సిఎం రేవంత్ సూచన

హైదరాబాద్,జూన్3

లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. లోక్‌సభ అభ్యర్థులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలతో ఆయన జూమ్ సమావేశం నిర్వహించారు.

మిగతా 2 లో



## సిఎం రేవంత్ సచివాలయ ఎంట్రీ మార్పు

హైదరాబాద్,జూన్3

తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ ద్వారాం మారనుంది.

# లిక్కర్ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం

- కవిత జ్యుడిషియల్ కస్టడీ 7వరకు పొడిగింపు
- ఛార్జిషీటులో పేర్కొన్న ఇడి

న్యూఢిల్లీ,జూన్3

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 7వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. మళ్లీ తిరిగి జూన్ 7న కవితపై సీబీఐ చార్జ్‌షీట్ దాఖలు చేయనున్నది.

మిగతా 2 లో



## నల్లగొండ వాటర్ ట్యాంక్‌లో మృతదేహం

2లో

- పదిరోజులుగా అదేనీటిని తాగి పట్టణ ప్రజలు
- తప్పిపోయిన ఆవుల వంశీ బాడీగా గుర్తింపు
- ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్న కెటిఆర్

# రేవంత్ ఎప్పటికీ ఉద్యమకారుడు కాడు

- కెసిఆర్ మాత్రమే తెలంగాణకు రక్ష
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

2లో






2

# స్టాక్ మార్కెట్లు కొత్త రికార్డు

## లోక్‌సభ ఫలితాలపై బిజెపిలో ఉత్కంఠ

2

పది స్థానాలు గెలుస్తామన్న ధీమా

హైదరాబాద్,జూన్3






## పేదలను విస్మరించిన బిఆర్ఎస్

- ఇంకా కల్లబొల్లి మాటలతో కాలక్షేపం
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
- త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

## అమలుకు నోచుకోని కేంద్రమంత్రి

# నితిన్ గడ్కరీ హామీ

## భారీగా పెరిగిన టోల్ చార్జీలు

## టోల్ రహిత హామీలు బుట్టదాఖలు

2లో

న్యూఢిల్లీ,జూన్3

వాహనదారులకు అలర్ట్.. టోల్ ఛార్జీలు భారీగా పెరిగాయి. దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలు సగటున 5 శాతం పెరిగాయి. పెరిగిన ధరలు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే.. పెరిగిన టోల్ రేట్లు మార్చి 31, 2025 వరకు అమల్లో ఉంటాయి. టోల్ ఛార్జీలు లేకుండా చేస్తామన్న కేంద్రమంత్రినితొఇని గడ్కరీ హామీలు అమలు కావడం లేదు.



# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది

**వీణవంక :**

తన్నీరు హరీష్ రావు టీం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ గ్రామంలోని ఉపాధిహామీ కూలీలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసి ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించిన తెలంగాణలో బంగారు తెలంగాణ కోసం బాటలు వేసే దిశగా పనిచేసిన మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్యే మా ప్రియతమ నేత మాలాంటి యువతరానికి ఆదర్శప్రాయ నాయకుడు గౌరవనీయులు తన్నీరు హరీష్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఇప్పుడున్న ఈ రాజకీయ క్షేత్రంలో మాకు వేణుదండగా ఉంటూ అండగా నిలిచి ముందుకు నడిపిస్తారని అదేవిధంగా ఆ భగవంతుని ఆశీస్సులు మీపై మీ కుటుంబం పై చూపి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఇంకా ప్రజల మన్నలను పొందుతూ ప్రజా జీవిత క్షేత్రంలో ఇంకో స్థాయికి ఎదగాలని మనస్పూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో తన్నీరు హరీష్ రావు టీం రాష్ట్ర నాయకులు యరా సుమన్, గడ్డం అజయ్ తిరుపతి శ్రీధర్ జతిన్ వర్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# అమలుకు నోచుకోని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ

మొదటి పేజీ తరువాయి

**భారీగా పెరిగిన టోల్ చార్జీలు**

**టోల్ రహిత హామీలు బుట్టదాఖలు**

**న్యూఢిల్లీ,జూన్3**

వాహనదారులకు అలర్ట్.. టోల్ ఛార్జీలు భారీగా పెరిగాయి. దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలు సగటున 5 శాతం పెరిగాయి. పెరిగిన ధరలు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే.. పెరిగిన టోల్ రేట్లు మార్చి 31, 2025 వరకు అమల్లో ఉంటాయి. టోల్ ఛార్జీలు లేకుండా చేస్తామన్న కేంద్రమంత్రినితొఇని గడ్కరీ హామీలు అమలు కావడం లేదు. రహదారులను విస్తరిస్తున్నందున భారం తప్పడం లేదన్నారు. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా.. బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు పెరిగాయి. భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. స్థానికుల నెలవారీ పాస్‌పైనా రూ.10 పెంచడంతో.. నెలవారీ పాస్ రేట్ రూ.330 నుంచి 340కి పెరిగింది. వాహనదారులకు ధరలపై ఆందోళన లేకుండా టోల్?ఎ÷-లాజాల వద్ద బోర్డులను ఏర్పాటు చేసినట్టు నిర్వహణ సంస్థ తెలిపింది.ఔటర్ రింగ్ రోడ్డు టోల్ ఛార్జీలు సైతం పెరిగాయి. ఆర్థిక సంవత్సరం 2024 -25 కి సంబంధించి టోల్ చార్జీలను సగటున ఐదు శాతం పెంచుతున్నట్లు ఐఆర్‌బీ ఇన్ఫ్రా సంస్థ ప్రకటించింది. హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నటువంటి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్ ను ఐఆర్బి సమస్త గత ఏడాది 30 ఏళ్ల వరకు లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే నిబంధన ప్రకారం ఐదు శాతం వరకు టోల్ చార్జీలను పెంచుకునేటటువంటి వెలుసు బాటు ఉంది. ఇందులో భాగంగానే కొత్త ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వివిధ రకాల వాహనాలను 6 క్యాటగిరీలోగా విభజించి చార్జీలను నిర్ణయించారు. కొత్తచార్జీలపై అవగాహన కోసం టోల్ ఎ÷-లాజా వద్ద బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. కాగా.. ఏటా టోల్ చార్జీలను ఏప్రిల్ ఒకటిన పెంచుతారు. కానీ ఈసారి లోక్‌సభ ఎన్నికల కారణంగా ఛార్జీల పెంపును వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జూన్ 1తో చివరి దశ పోలింగ్ ముగియడంతో టోల్ ధరల పెంపునకు ఈసి అనుమతి ఇచ్చింది. కేటగిరీలుగా టోల్ చార్జీలను విభజించారు. ప్రతి కిలోమీటర్ కి వాహనాన్ని బట్టి ఛార్జీలను పెంచారు. కారు, జీపు లాంటి వెహికల్స్ కు 2.34 రూపాయలు.. కాగా మినీ బస్సుకు 3.77 ఇక బస్సు రెండు ఆక్సిల్ ఉన్న ట్రక్కుకు 6.69, మూడు ఆక్సిల్ ఉన్నటువంటి వాహనాలకు 8.63 రూపాయలు.. ఇక భారీ నిర్మాణ యంత్రాలు ఎర్త్ మూవింగ్ ఎక్విప్మెంట్ నాలుగు ఐదు ఆరు ఆక్సిల్ ఉన్నటువంటి ట్రక్కులకు 12.40, భారీ వాహనాలు 7 అంతకంటే ఎక్కువ యాక్సిస్ ఉన్న వాహనాలకు 15.09 టోల్ ఛార్జీలను విధించారు. ఇక రాష్ట్రంలో ఎక్కువగా రాకపోకలు సాగే హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు దగ్గర టోల్ ప్లాజాలు ఉన్నాయి. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా.. ఇరువైపులా కలిపి రూ.10, బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు, భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. ఇక స్థానికుల నెలవారీ పాస్ రూ.330 నుంచి 340కి పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై దాదాపు 855 వరకు టోల్ ప్లాజాలు ఉన్నాయి. రహదారుల మరమ్మతులు, నిర్వహణ కోసం ఏటా టోల్ ఛార్జీలను పెంచుతూ వస్తుంది.

మొదటి పేజీ తరువాయి

# రేవంత్ ఎప్పటికీ ఉద్యమకారుడు కాదు

## కెసిఆర్ మాత్రమే తెలంగాణకు రక్ష

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట,జూన్3**

:రేవంత్ రెడ్డి సీఎం కావచ్చు.. కానీ ఎన్నటికీ ఉద్యమకారుడు కాలేదని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ద్రోహిగానే చరిత్రలో మిగిలిపోతాడే తప్ప.. ఏనాటికీ ఉద్యమకారుడు కాలేదని విమర్శించారు. ఉద్యమకారులన్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే హరీశ్‌రావు.. జెండా ఆవిష్కరించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం స్వరాష్ట్ర పోరాటం చేశామని గుర్తు చేశారు. ఎలాంటి ఆశలు లేకుండా, ఎలాంటి ఆకాంక్షలు లేకుండా, ప్రజల కోసం, తెలంగాణ ఆత్మగౌరవం కోసం, దశాబ్దాల కలను నిజం చేయడం కోసం పనిచేసిన వారందరినీ గుర్తుచేసుకోవడమే ఈ దశాబ్ది ఉత్సవాల్లో నిజమైన పండగ అని హరీశ్‌రావు అన్నారు. ఉద్యమానికి నాయకత్వం వహించిన జిల్లా నేతలను గౌరవించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి నిర్ణయించడం హర్షనీయమని హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో ప్రతి ఒక్కరూ ఉద్యమకారులే అని.. ప్రతి ఒక్కరినీ సన్మానించుకోవాలని తెలిపారు. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన పత్రికా ప్రకటనల్లో ఎక్కడా జై తెలంగాణ అని లేదని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ప్రకటనల్లో జై తెలంగాణ.. జైజై తెలంగాణ అని కచ్చితంగా ఉండేదని గుర్తుచేశారు. ఆరోజు సమైక్య పాలనలో జై తెలంగాణ మాటను నిషేధించారని తెలిపారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ పదం మాయమైందని విమర్శించారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ సోయిని ఖతం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కుల కోసం, ప్రయోజనాల కోసం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు.

# పేదలను విస్మరించిన బిఆర్ఎస్

**ఇంకా కల్లబొల్లి మాటలతో కాలక్షేపం**

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తాం**

**త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**

**ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**

**ఖమ్మం,జూన్3**

పేదవారిని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధి చేస్తే తాము దానిని నాశనం చేసాం అన్న విధంగా కెసిఆర్ తదితరులు మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీట్లు వచ్చే పరిస్థితి లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి అన్నారు. ఆయన సోమవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో పర్యటించిన సందర్భంగా ఈ విషయం తెలిపారు. రూ. 22.5 వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తిచేస్తామన్నారు. గడచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కట్టినవి కూడా చేతికి ఇవ్వలేదని అన్నారు. అహంకారం, కల్లబొల్లి మాటలతో కాలాన్ని నెట్టుకొచ్చిందన్నారు. పేదలను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి.. ప్రయోజనాలు కలిగించలేదని అన్నారు. పేదవారి ప్రభుత్వం వచ్చిన తరువాత రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని, అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, మీరిచ్చిన అవకాశంతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని శ్రీనివాసరెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం, కొత్త కొత్తూరులో ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనాడు ఎన్నికల సభలో ప్రజలు అడిగిన కోరికలు నెరవేరుస్తానని మాటిచ్చానని, మీరు అడిగిన న్యాయమైన కోరికలు తీరుస్తానని మంత్రి పొంగులేటి అన్నారు. రాబోయే ఏడాది లోపే పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో పేదవారికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. రూ. ఇరవై రెండున్నర వేల కోట్లు ఖర్చు పెట్టి ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తామన్నారు. ప్రధాన ప్రతి పక్షం కల్లబొల్లి మాటలు మాట్లాడితుందని ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు.

# నల్లగొండ వాటర్ ట్యాంక్‌లో మృతదేహం

మొదటి పేజీ తరువాయి

**పదిరోజులుగా అదేనీటిని తాగి పట్టణ ప్రజలు**

**తప్పిపోయిన ఆవుల వంశీ బాడీగా గుర్తింపు**

**ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్న కెటిఆర్**

**నల్లగొండ,జూన్3**

నల్లగొండ మున్సిపాలిటీలోని 11 వార్డు పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకులో అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభించడం స్థానికంగా కలకలం రేపింది. వాటర్ ట్యాంకులో వాటర్ చెక్ చేయగా అందులో డెడ్ బాడీ ప్రత్యక్షమైంది. వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది మృతదేహాన్ని వెలికి తీశారు. హనుమాన్ నగర్‌కు చెందిన ఆవుల వంశీగా గుర్తించారు. అతడు పది రోజుల క్రితం నుంచి కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదైయింది. అయితే అతడు ఆత్మహత్య చేసుకున్నా డా? లేక ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడా అనే విషయం తెలియాల్సి ఉంది. కాగా, ఇదే నీళ్లను గత పది రోజులుగా మున్సిపాలిటీ ప్రజలు తాగుతున్నారు. కలుషిత నీటిని 10 రోజుల నుంచి వాడామని తెలియడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, కొద్ది రోజుల క్రితం నాగార్జునసాగర్‌లో ఎండల తాకిడితో.. దాహం తీర్చుకోవడానికి ఒకదాని వెంట ఒకటి మినీ ట్యాంకులోకి దిగిన కోతులు అందులోనే ప్రాణాలొదిలిన వైనం బయటపడిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే నల్గొండ మున్సిపాలిటీలోని పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకర్‌లో మృతదేహం లభించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ట్విట్టర్ (ఎక్స్) వేదికగా నిప్పులు చెరిగారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పాలన అని విమర్శించారు. కోతల్లేని కరెంట్ ఇవ్వలేరు.. కోతకొచ్చిన పంటకు సాగునీళ్లు ఇవ్వలేరు.. కోతులు పడి చనిపోయినా వాటర్ ట్యాంకులను పట్టించుకోరని కేటీఆర్ అన్నారు. చివరికి.. నల్గొండలోని నీటిట్యాంకులో పదిరోజులుగా శవం ఉన్నా నిద్రలేవరని మండిపడ్డారు. సాగర్ ఘటన స్మృతిపథం నుంచి చెరిగిపోకముందే.. కాంగ్రెస్ సర్కారులో మళ్లీ అదే నిర్లక్ష్యం.. అదే నిర్లిప్తత.. కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత మంచినీళ్లు కూడా ఇవ్వలేని సర్కారిది ప్రజారోగ్యాన్ని పూర్తిగా గాలికొదిలేసిన గలీజు పాలన ఇది అని ఎద్దేవా చేశారు.మిషన్ భగీరథ పథకంతో.. దశాబ్దాల తాగునీటి తండ్లాటను తీరిస్తే.. కనీసం నీటిట్యాంకుల నిర్వహణ కూడా చేతకాని అసమర్థ ప్రభుత్వమిది అని విమర్శించారు. జలమే జగతికి మూలం అని గుర్తుంచుకోండి అని తెలిపారు. ఈ సర్కారు తీరు మారకపోతే? జనమే కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని స్పష్టం చేశారు.

# లోక్‌సభ ఫలితాలపై బిజెపిలో ఉత్కంఠ

## - పది స్థానాలు గెలుస్తామన్న ధీమా

**హైదరాబాద్,జూన్3(**

లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ బీజేపీ భారీ అంచనాలు పెట్టుకుంది. రేపే లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. కౌంటింగ్ ఏజెంట్లకు కమలం పార్టీ శిక్షణను ఇచ్చింది. కౌంటింగ్ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచనలు చేస్తున్నారు. డబుల్ డిజిట్ స్థానాలను దక్కించుకుంటామని బీజేపీ ధీమాలో ఉంది. తెలంగాణ బీజేపీలో ఎగ్జిట్ పోల్స్ ఉత్సాహం నింపింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 20 శాతం ఓట్లతో బీజేపీ 4 స్థానాలు గెలిచింది. సిట్టింగ్ స్థానాలతో పాటు.. మరో అరడజను సీట్లను గెలుచుకుంటామని బీజేపీ తెలిపింది. సిట్టింగ్ స్థానాలతో పాటు.. అదనంగా ఒక్క స్థానం గెలిచినా తమకు బోనసేనని బీజేపీ చెబుతోంది. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ కావడంతో పార్టీల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ కంటే ముందు ఉంటామా.. లేదా? అన్న టెన్షన్‌లో బీజేపీ.. ఎక్కడ బీజేపీ ముందుకెళుతుందోనన్న టెన్షన్‌లో కాంగ్రెస్ పార్టీలున్నాయి. సర్వేలు కూడా కాస్త బీజేపీకే అనుకూలంగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో టెన్షన్ ప్రారంభమైంది. అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అగ్రస్థానంలో ఉంటుందని సర్వేలు చెప్పడం ఆ పార్టీకి ఇబ్బందికర పరిణామం. పైగా ప్రభుత్వంపై పల్లెల్లో వ్యతిరేకత ప్రారంభమైందన్న వార్తలు సైతం ఆ పార్టీని గందరగోళంలోకి నెట్టేస్తున్నాయి.

# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

## ఓట్ల లెక్కింపు రోజున 144 సెక్షన్ అమలులో ఉండును

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**నెక్కొండ / వరంగల్ 03 జూన్**

పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు వేళ ఎవరికైనా విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన క్రింద కేసులను నమోదు చేయబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. నాల్గవ తేదీన ఎనమాముల మార్కెట్ లో నిర్వహించబడే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుగాను ప్రత్యేక భద్రత ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని ఇందుకోసము ముగ్గురు డీసీపీలు, పది మంది ఏసీపీలు, 29మంది ఇన్స్ స్పెక్టర్లు, ఆర్ ఐలు, ఇన్స్పెక్టర్లు ఆర్ఎస్ఐలు 52 మంది, ఏ ఎస్ ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు 77 మంది, పోలీస్ కానిస్టేబుళ్ళు 172, మహిళా కానిస్టేబుళ్లు 48, హోంగార్డులు 44, 32 మంది క్యూ ఆర్ టీమ్స్, మూడు టిజీ ఎస్ పి ప్లాటూన్స్, వీరితో పాటు బాంబ్ డిస్పోజబుల్ టీమ్స్, కమ్యూనికేషన్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తారు. ఓ ఓట్ల లెక్కింపు రోజున 144 అమలు చేయబడటంతో పాటు ఎలాంటి వూరేగింపులు, సభలు, సమావేశాలను నిర్వహించేందుకు అనుమతి లేదని పోలీస్ కమిషనరేట్ ఒక ప్రకటన తెలిపారు.

# ఎండ దెబ్బతో మృతి చెందిన మహిళ

**మహబూబాబాద్ / గూడూరు 03 జూన్**



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగా గ్రామం గన్య చెక్రు తండా కు చెందిన బాధావతు ధాని (49) భర్త కోమల్య అనే మహిళ ఎండ దెబ్బ తో మృతి చెందడం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గూడూరు మండలం గుండెంగా గ్రామం గన్య చక్ర తండాకు చెందిన బాధావతు ధాని ఆదివారం పని నిమిత్తం బావి దగ్గరికి వెళ్లి మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చారు. అప్పటికే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇంటికి వచ్చిన ధాని స్పృహ కోల్పోయారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందడం జరిగిందని చెప్పారు. మృతురాలికి కూతుర్లు, కుమారులు చిమ్న (సుమన్) ఉన్నారు. అందరితో ఆప్యాయతంగా ఉండే మృతురాలు బాధావతు ధాని చనిపోవడంతో గ్రామ ప్రజలు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ను కలిసిన భూక్య సంతోష్ నాయక్

**జూన్ 03**

యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్,జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్,ను మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలను చర్చిస్తు తండాల అభివృద్ధి, గిరిజన 10 శాతం రిజర్వేషన్ బిల్లును, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, భారతదేశంలో ఒకే కులము ఒకే భాష మాట్లాడే బంజారాలను,బంజారా భాషను గోర్ బోలీ నీ 8 వ, షెడ్యూల్లో చేర్చాలని,అలాగే వివిధ అంశాల మీద చర్చించారు,



## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి





ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా కార్యాలయం లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ , మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ లో రాష్ట్రస్థాయి ప్రతిభ కనపరిచిన నర్మెటవాసి

ప్రజా గొంతుక నర్మెట్ట//



జనగామ జిల్లా నర్మెట్ట మండలం(మచ్చు పహాడ్) ఉసిక బాయి తండాకు చెందిన బానోతు రవీందర్ - సరస్వతిల కూతురు కుమారి బానోతు రియా ఏకశిలా పబ్లిక్ స్కూల్ జనగామలో పదవ తరగతి వరకు చదివి, పాలిటెక్నిక్-2024 నందు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఎంపీసీ విభాగంలో 194వ ర్యాంకు ఏం బైపిసి విభాగంలో 143 ర్యాంకు సాధించింది భవిష్యత్తులో దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థలు ఐఐటీలలో చదివి, భవిష్యత్తులోకలెక్టర్ కావాలని అనుకుంటున్నాను. నాపై నమ్మకం ఉంచిన నా తల్లిదండ్రులకు,నేను చదువుకున్న పాఠశాలకు, జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ వారు నన్ను చాలా సపోర్ట్ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అన్నారు. కాగా తండ్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిగొప్పులలో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు.

## బొల్లారం రా నీ సంగతి చూస్తా...

విలేకరిని బెదిరించిన బిజెపి కౌన్సిలర్ భర్త

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 03



బొల్లారం మున్సిపల్ పరిధిలో ఓ పార్కు కబ్జాపై కథనం రాసినందుకు ఓ పత్రికలో పనిచేస్తున్న విలేకరిని బిజెపి కౌన్సిలర్ భర్త సదరు విలేకరిని అసభ్య పదజాలలతో నీ అంతు చూస్తానని బెదిరించారు. విలేకరిపై బెదిరింపులకు దిగిన కౌన్సిలర్ భర్త పై జర్నలిస్ట్ నాయకులు మండిపడ్డారు. జర్నలిస్టు నాయకులు అంతా కలిసి సిఐ గంగాధర్ ను కలిసి కౌన్సిలర్ భర్త పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఆయన పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ రెడ్డి

ప్రజా గొంతుకు ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 03



తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బొల్లారం మున్సిపల్ యువజన కాంగ్రెస్ నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి దంపతులు సోమవారం ఉదయం వి.ఐ.పి బ్రేక్ దర్శన సమయంలో దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి, శ్రీవారి దర్శన అనంతరం వేద ఆశీర్వచనం చేయించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరు సుఖ:సంతోషాలతో, ఆయు-ఆరోగ్యాలతో జీవించాలని శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు

## హాస్పటల్లో.బి ఆర్ ఎస్ నాయకుడు గడప రాకేష్.పరామర్శించిన



బాల్క సుమన్ కొప్పుల ఈశ్వర్ దివాకర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల పట్టణం సోమవారం నిన్న గుర్తు తెలియని వ్యక్తులు టిఆర్ఎస్ మంచిర్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి పై హత్య ప్రయత్నం చేసిన గడప రాకేష్ ను హాస్పటల్లో బాల్క సుమన్ కొప్పుల ఈశ్వర్ దివాకర్ రావు పరామర్శించి దాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్నారు ఏమి అధర్యపడవద్దు అని బాధితునికి ధైర్యం నింపినారు అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ.ప్రశ్నిస్తే దాడులు.ఎదిరిస్తే హత్యలు ఇది రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు. ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని. పేర్కొన్నారు.

# సింగరేణి పైపులైన్ల లీకేజీలను అరికట్టాలి

-తాగునీటి వృధాపై యాజమాన్యం స్పందించాలి

- సింగరేణి జీఎంకు సిపిఐ కౌన్సిలర్ల బృందం వినతి

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) :

జూన్ 3 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ బస్తీలు, కార్మిక వాడల్లో సింగరేణి సంస్థ త్రాగునీటి సరఫరాకు ఏర్పాటు చేసిన పైపులైన్లకు ఏర్పడిన లీకేజీలను అరికట్టాలని సిపిఐ పక్ష కౌన్సిలర్లు, నాయకుల బృందం సింగరేణి అధికారులను కోరారు. ఈ మేరకు పట్టణమరిధిలోని దుర్గకళామందిర్ సమీపంలో ఏర్పడిన పైపులైన్లు లీకేజి ప్రాంతాన్ని సోమవారం కౌన్సిలర్లు, నాయకుల బృందం సందర్శించింది. అనంతరం సింగరేణి సంస్థ సివిల్ జనరల్ మానేజర్ రాజ్ కుమార్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాల దాహార్తిని తీర్చేందుకు సింగరేణి సంస్థ పైపులైన్లు ఏర్పాటుచేసి నీటి సరఫరా చేపడుతోందని, చాలా యేండ్ల క్రితం ఏర్పాటుచేసిన పైపులైన్లు కావడంతో లీకేజీలు ఏర్పడి త్రాగునీరు వృధా అవుతోందని, నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాజమాన్యం స్పందించి పైపులైన్లకు ఏర్పడిన లీకేజీలను అరికట్టాలని, క్రమంతప్పకుండా నీటి సరఫరా చేపట్టాలని కోరారు. ప్రతినిధి బృందంలో నాయకులు, కౌన్సిలర్లు గెడ్డాడు నగేష్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, యూసుఫ్,



బోయినవిజయ్ కుమార్, అజీజ్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ సెంటర్ వద్ద పోలీస్ భద్రతను పర్యవేక్షించిన సి పి.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం

కౌంటింగ్ బందోబస్త్ విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు ఆదేశాలు,

పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహణకు భద్రత పరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో రేపు జరగబోయే ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి చేయవలసిన విదుల పై పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని రామగిరి లో పోలీస్ అధికారులకు, సిబ్బందికి బ్రీఫింగ్ సమావేశంలో పలు సూచనలు, సలహాలు, ఆదేశాలు జారీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ .

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, కమీషనరేట్ వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. విధుల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసేలా నిబద్ధత తో విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు తమ వద్ద ఉన్న సిబ్బంది పూర్తి సమాచారం తెలిసి ఉండాలని, తమకు అప్పగించిన విధులపై రోల్ క్లారిటీ ఉండాలని సూచించారు.

అనంతరం కౌంటింగ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. కౌంటింగ్ సెంటర్ వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. ట్రాఫిక్ డైవర్షన్ పై అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఏసిపి రమేష్, పెద్దపల్లి ఏసిపి,





కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసిపి జాడి నరసింహులు, సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాలలో గత పది ఏళ్లలో

# గుండాయిజాన్ని పోషించింది దివాకర్ రావు కాదా.?

గడప రాకేష్ పై దాడిని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోంది

ప్రేమ్ సాగర్ రావు పై అసత్య ఆరోపణలు చేసిన.దివాకర్ రావు క్షమాపణ చెప్పాలి

మీడియా సమావేశంలో మంచిర్యాల కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా సోమవారం పట్టణ కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.ప్రశాంత వాతవరణంకు నెలవైన మంచిర్యాలలో గుండాయిజం, రౌడీయిజం ను పెంచిపోషించింది మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆయన తనయుడు నడిపెల్లి విజిత్ రావు కాదా అని కాంగ్రెస్ పార్టీ సూటిగా ప్రశ్నించింది. సోమవారం ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ మాట్లాడారు. దివాకర్ రావు కంటే ముందు ఎమ్మెల్యేలు గా పని చేసిన వారి పాలనలో ఎప్పుడు గొడవలు జరగలేదని ఉప్పలయ్య గుర్తు చేశారు. దివాకర్ రావు ఎమ్మెల్యేగా గెలిచాక ఆయన తనయుడు విజిత్ రావు ప్రోత్సాహంతో గుండాలు, రౌడీలు పెట్రేగిపోయారని ఆరోపించారు. గతంలో బీజేపీ నిరసన కార్యక్రమాలు చేస్తే దాడులు చేయాలంటూ బీఆరెస్ పార్టీ శ్రేణులను విజిత్ రావు రెచ్చకొట్టడం దివాకర్ రావుకు కనిపించలేదా అని నిలతీశారు. గడప రాకేష్ పై జరిగిన దాడిని తాము కూడా ఖండిస్తున్నామని రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణను కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు ముడిపెట్టడం దివాకర్ రావు అవివేకానికి తార్కానమని ఆయన ధ్వజమెత్తారు. గతంలో అనేక దౌర్జన్యాలకు పాల్పడిన రాకేష్ కు దివాకర్ రావు అమాయకుడంటు కితాబు నివ్వడం శోచనీయమని అన్నారు. గడప రాకేష్ తన అనుచరులతో ఓ చిరు వ్యాపారి ఇంటిపై దాడి చేసి ఇంట్లోని ఫర్నిచర్లు ధ్వంసం చేసి మహిళలపై దాడి చేశాడని అప్పుడు ఎమ్మెల్యేకు దాదాగిరిని దౌర్జన్యాన్ని ఎందుకు ఖండించలేదని ఆయన నిలదీశారు. అంతేకాకుండా తన బర్త్డే రోజున తల్వార్లు తిప్పి దాదాగిరి ప్రదర్శించాడని,అలాగే సురభి హెూటల్లోకి చొరబడి దౌర్జన్యం చేసి వ్యాపారాన్ని దెబ్బతీయాలని ప్రయత్నం రాకేష్ చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. అనేక వివాదాల్లో ప్రధాన కారకుడు అయినా రాకేష్ విజిత్ రావుకు ప్రధాన అనుచరుడని ఆయన విమర్శించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో దివాకర్ రావులో ఓర్వలేని తనం స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుపై దివాకర్ రావు విమర్శలు చేయడమే తప్ప మరో పని లేదని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పూదరి తిరుపతి మండిపడ్డారు. ప్రజల సమస్యలపై నిరంతరం ఆలోచన చేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రేమ్ సాగర్ రావు పై ఎన్ని విమర్శలు చేసిన ప్రజలు విశ్వసించబోరని ఆయన స్పష్టం చేశారు. విజిత్ రావు యువకులను చెడు అలవాట్లకు బానిస చేసి తల్లిదండ్రులను క్షోభకు గురి చేశాడని తెలిపారు. దివాకర్ రావు ఓటమి చెందడంతో వారు ఎంతో ఆనందపడ్డారని అన్నారు. ఎన్నికల





సమయంలో ప్రేమ్ సాగర్ రావుపై దాడులు చేయించడానికి రాయలసీమ, ఆంధ్ర నుంచి కిరాయి ముఠాను తీసుకురాలేదా అని నిగ్గతీశారు. మంచిర్యాల లో ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతంగా ఉంటూ అభివృద్ధి చేయాలనేది ప్రేమ్ సాగర్ రావు లక్ష్యమని ఆయన అన్నారు.

ప్రేమ్ సాగర్ రావు పై తప్పుడు ఆరోపణలు చేసిన దివాకర్ రావు వెంటనే ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్పాలని తూముల నరేష్ డిమాండ్ చేశారు. ఎక్కడ గొడవలు జరిగినా ప్రేమ్ సాగర్ రావుపై నెపం వేయాలని చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కూడా ప్రేమ్ సాగర్ రావు పై అనేక తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ ప్రజలు నమ్మకుండా 67 వేల మెజార్టీతో గెలిపించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రార్ఘువెందర్ రెడ్డి

కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్బి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు

కడ్తాల్ మండలం

మైసిగండి మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు...

అమ్మవారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించండం జరిగింది,

ఈ సందర్భంగా మాట్లాడుతూ

అమ్మవారి ఆశీస్సులు మన ప్రాంత ప్రజలపై ఎల్లపుడూ ఉండాలని,అమ్మవారి దయతో అందరు సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానని తెలియజేశారు

కార్యక్రమంలో

కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, సీనియర్ నాయకులు రచ్చ శ్రీరాములు,కాలే మల్లయ్య,జైపాల్ రెడ్డి,సురేష్ రెడ్డి,నరేందర్,వినోద్,మల్లయ్య,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,రఘు,కొండల్,శ్రీకాంత్ రెడ్డి,రమేష్,రమేష్ నాయక్,మల్లేష్,కిషన్,యాదయ్య,భరత్,ఎస్సీ సెల్ పర్షపాకుల శేఖర్,బీసీ సెల్ సైదులు,నాగిల్ల



శివ,మల్లేష్,ఇమ్రాన్ బాబా,%చీూఖ×% శ్రీను నాయక్,మహేష్,రాహుల్, లతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్**

ప్రజా గొంతుక న్యూస్: /తెలంగాణ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని హుడా కాలనీలో రంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్ గార్లతో కలిసి జిల్లా అధ్యక్షులు,మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను పార్టీ జెండాను ఆవిష్కరణ కార్యక్రమంలో,ఆవిష్కరించి, మిఠాయిలు పంచుకున్నారు.అనంతరం కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో, స్థానిక శంషాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్,శంషాబాద్ రూరల్ అధ్యక్షులు చంద్ర రెడ్డి, చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి , ఎంపీపీ జేయమ్మ శ్రీనివాస్ , దీపా మల్లేష్,సతీష్ మోహన్ రావు,హనుమంతు ముదిరాజ్, నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు.దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది.

## బిజెపి 400 పైచిలుకు సీట్లు సాధిస్తుంది



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండల పరిధిలోనీ నేలపట్ల గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో రేపు జరగబోయే ఫలితాల్లో బిజెపి 400 పైచిలుకు సీట్లు సాధించాలని మళ్లీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు చౌట శివకుమార్ గౌడ్ , భాజపా సీనియర్ నాయకులు పబ్బు కుమార్ గౌడ్ ,బుట్టి శ్రీను , పబ్బతి శేఖర్ ,చౌట సంపత్ కుమార్, చిన్నం రమేష్ ,చౌట శ్రీను, మద్దోజుసత్యనారాయణ, పోతగోని అశోక్, కాసోజు కనుక చారి,చౌట దేవేందర్, బుట్టి లింగస్వామి, చిన్నం లింగస్వామి, పబ్బతి కిరణ్ కుమార్, పి.వినయ్ పి. సాయిరాం,ఎం.శివ ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల పోస్టర్లను విడుదల చేసిన పోలీసులు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సమాచారం మాకు....
బహుమతి మీకు .

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఇటీవల మావోయిస్టుల కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో సరిహద్దు ప్రాంతం గుత్తి కోయాల గ్రామాలపై పోలీసులు నిఘా పెంచారు. సరిహద్దు అడవులను జల్లెడ పడుతున్నారు, వినూత్నంగా డోర్ స్టిక్కర్లు అంటించారు. అందులో భాగంగా ఆదివారం మావోయిస్టులు సమాచారం మాకు ,బహుమతి మీకు .అనే వాల్ పోస్టర్ను సిఐ రాజు వర్మ ఆధ్వర్యంలో ఎస్సైలు టీ విఆర్ సూరి, నర్సిరెడ్డి తమ సిబ్బందితో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన కూడళ్ళలో జనసంచారం అధికంగా ఉన్న చోట గోడలకు రివార్డు మావోయిస్టుల వాల్ పోస్టర్ ను అంటించారు. గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు పార్టీ పూర్తిగా నశించిపోతుంద ని, ఎట్టి పరిస్థితుల్లో మండలంలో మావోయిస్టు కార్యకలాపాలకు అవకాశం లేదని తెలిపారు.

## చందన స్కూల్ ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని విద్యానగర్ ఉన్న చందన స్కూల్ యజమాన్యం హాలిడేస్ సమయంలో చిన్న పిల్లలకి సమ్మర్ క్యాంపు అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.అట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ మున్సిపల్ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. చైర్మన్ చేతుల మీదుగా చిన్నపిల్లలకి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగినది. వారు మాట్లాడుతూ..చిన్నారులకు చదువుతోపాటు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేసి కరాట, కుంగ్ ఫు, డ్యాన్స్ లాంటివి నేర్పడంతో చిన్నారులు ఎదుగుదలకు దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చందన స్కూల్ ప్రిన్సపాల్ శ్రీమతి ఎ.రామేశ్వరి, కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, డైరెక్టర్ గోవర్ధన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగ్గురు దేవుళ్ళ సాక్షిగా దొంగతనం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని త్రికుటాలయంలో చోరీ జరిగిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది.ఈ మధ్య ఆలయం నిర్మించి సంవత్సరం అయిన సందర్బంగా పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు కానుకలుగా సమర్పించిన నగదు పై దొంగల కన్ను పడింది ఆదివారం రాత్రి పిడుగులతో కూడిన వర్షం రావడంతో ఇదే అదునుగా భావించిన దొంగలు దేవాలయ తలపుల తాళాలు గునపంతో పగులగొట్టి లోపలికి వెళ్లి హుండీ తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు.శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి,శ్రీ వెంకటేశ్వర స్వామి వారి త్రికూట ఆలయంలో దొంగలు గుణపంతో తాళాలు పగలగొట్టి నగదు దోచుకున్నారు.దేవుళ్ళ నగలు మాత్రం ముట్టుకోలేదు కేవలం నగదు ఎత్తుకెళ్లారు.సోమవారం

ఉదయం ఆలయ పూజారి రావడంతో తలుపులు తెరిచి,తాళాలు పగులగొట్టి ఉండటం గమనించి ఆలయ కమిటీ వారికి వెంటనే సమాచారం అందించారు.ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సిసి ఫుటేజ్ పర్యవేక్షణ చేశారు. వివరాలు తెలియాల్సి ఉంది.

## నల్లగొండ జిల్లా నల్లగొండ మున్సిపాలిటీ పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంక్ లో శవం

**అదే నీళ్లను గత పది రోజులుగా తాగుతున్న మున్సిపాలిటీలోని పలు వార్డ్ ప్రజలు**

ప్రజా గొంతుక ప్రతినిధి//షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా//







నల్లగొండ జిల్లా నల్లగొండ మున్సిపాలిటీలో పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంక్ లో శవం తాగునీరు తేడాగా ఉండడం తో 11 వార్డ్ ప్రజలు వాటర్ సప్లై సిబ్బంది పై ఫైర్

ట్యాంక్ లో వాటర్ ని చెక్ చేసిన మున్సిపాలిటీ సిబ్బంది, స్థానికులు ట్యాక్ లో డెడ్ బాడీ ప్రత్యక్షం మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం పై మండిపడుతున్న స్థానికులు

నీళ్ల ను అందించే విషయంలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మున్సిపాలిటీ సిబ్బంది అంటూ ఫైర్ గతంలోనూ నాగార్జునసాగర్ మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ లో దాదాపు 30 కోతులు మరణం ఆ ఘటన మరువకముందే నల్లగొండ మున్సిపాలిటీ లో మనిషి డెడ్ బాడీ నీళ్ల ట్యాంక్ లో ఉన్న మృతదేహం హనుమాన్ నగర్ కి చెందిన ఆవుల వంశీగా గుర్తింపు గత నెల 24 వ తేదీ కనబడడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు వచ్చింది.

## నిడమనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం లో11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //
నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//నిడమనూరు



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం నిడమనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతాకావిష్కరణ చేసిన నిడమనూరు సబ్ రిజిస్టర్ వరప్రసాద్, మరియు కార్యాలయ సిబ్బంది , మంగా నాయక్, లక్ష్మి, రాజు, శ్రీనివాస్ ఉస్మాన్, సాహెబ్ జాన్ పాల్గొన్నారు.

## కోట్లాది ప్రజల ఆకాంక్ష.. లక్షలాది ఉద్యమకారుల పోరాటం. తెలంగాణ రాష్ట్రం







**ముగింపు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్**

ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల జిల్లా సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ పతాక ఆవిష్కరణ చేసినారు అనంతరం తెలంగాణకు ముందున్న పరిస్థితులను వివరిస్తూ స్పీకింగ్ జస్టిస్ డాక్యుమెంటరీ తరువాత తెలంగాణ వచ్చిన సందర్భంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రగతిని వివరించే డాక్యుమెంటరీలను వివరించినారు అనంతరం బాల్క సుమన్.మాట్లాడుతూ

వందలాది అమరుల చిరకాల స్వప్నం. తెలంగాణ రాష్ట్రం కోట్లాది ప్రజల ఆకాంక్ష లక్షలాది ఉద్యమకారుల పోరాటంచావు నోట్లో తలపెట్టి లక్ష్యాన్ని ముద్దాడిన కేసీఆర్ గారి ఉక్కు సంకల్పం.వెరసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం. అనితరతరాలు తెలంగాణ బిడ్డల ఆకాంక్ష నెరవేరి దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న శుభ సందర్భం అని పేర్కొన్నారు జిల్లా ప్రభుత్వ దావఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసినారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు ,బీఆర్ఎస్ నాయకులు, డాక్టర్ రాజా రమేష్ నడిపెల్లి విజిత్ రావు లక్షత్ పెట్ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య జిల్లా టిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు. పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాన్ని హాస్పిటల్ లో చేర్చిన సజ్జద్



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

– యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జద్ ఆధ్వర్యంలో

జమ్మికుంట జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు కొత్తపల్లి లో నివసిస్తున్న రమేష్ కుటుంబం గత నెల రోజులుగా అతని భార్య,తాను ఇద్దరు అనారోగ్యం భారిన పడ్డారు.భార్య థైరాయిడ్ తో, భర్త పచ్చకామెర్ల తో భాధపడుతుంటే చుట్టుపక్కల ఉన్న కుటుంబాలు చేరదీసి కొంతమేర సహకరించినప్పటికీ ఆరోగ్య సమస్య పరిష్కార కాకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జద్ సమస్య తెలుసుకొని సోమవారం వారి ఇంటికి వచ్చి 108 ని పిలిపించి ప్రభుత్వ ఆసుపత్రికి వారిని తరలించి ఇద్దరు భార్యాభర్తలకి మెరుగైన చికిత్సను అందించాలని డాక్టర్లతో మాట్లాడటం జరిగింది. వీరికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నరు,వీరి కుటుంబం కూలి చేసుకొని బ్రతికే పరిస్థితుల్లో ఉన్నందున అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఎవరైనా దాతలు ఉంటే ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నాను. అనారోగ్యంతో బాధపడుతున్న రమేష్ కుటుంబాన్ని హాస్పిటల్లో చేర్పించిన సజ్జద్ ను 19వ వార్డు ప్రజలు అభినందించారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ సజ్జు ఘనంగా సన్మానం



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

జమ్మికుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా %ూజజ% నుండి నియమించబడిన మొహమ్మద్ సజ్జు ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ జూడయాత్ర నుండి మొదలై రేవంత్ రెడ్డి పాదయాత్ర భట్టి పాదయాత్ర లో అహర్నిశలు కష్టపడి సామాన్యకులు సామాన్యులకు అండగా నిలబడి దేనికి బెదరకుండా పార్టీ ముందుకు సాగే విధంగా కష్టపడ్డా మా సజ్జు ఇక ముందు ముందు చాలా గొప్ప పదవులు రావాలని మా మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుకుంటూ దీనికి సహకరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, దుద్దుల శ్రీధర్ బాబు , ఎంఎల్సి బల్మూర్ వెంకట్ , హుజురాబాద్ నియోజకవర్గం ఒడితల ప్రణవ్ బాబు ధన్యవాదాలు తెలుపుతున్నాము ఈ కార్యక్రమంలో %ంఏ% ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాసపల్లి రమేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, దొగ్గల భాస్కర్ ,

ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ ,వేణు , సురేష్, సల్లు బాబా, శివ ,హర్షర్ ,శశి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల

## ఆదివాసీల దాహం తీరుస్తున్న గోరింట్ల వెంకటేశ్వరరావు,






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్లలో ప్రతీ ఆదివారం జరిగే సం తకు, మిగతా రోజుల్లో కూడా చుట్టు పక్కల గ్రామాలతో పాటు ఛత్తీస్ ఘడ్ నుంచి అనేక మంది ఆదివాసీలు నిత్యావసర సరుకుల కోసం చర్లకు వస్తుంటారు. ఎంతో దూరంనుం డి వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు రఘు థియేటర్ రోడ్డులోని చిన్న బార్బర్ నడిపించు కునే గోరింట్ల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు అనే అన్నదమ్ములు తన షాపుల ముందే తన సొంత ఖర్చులతో మట్టి కుండలతో చలివేం ద్రాన్ని ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చుతూ వస్తు న్నాడు. ఇది గమనించిన చర్ల 1996-1997 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు నాలుగు సంవత్సరాల క్రితం రూ.20 వేల విలువ చేసే వాటర్ కూల ర్ను ఇచ్చారు. అప్పటి నుండి నేటి వరకు సుమారు పదకొండు సంవత్సరాలుగా సొం తంగా మంచినీళ్లను కొని ఏజన్సీ గ్రామాల ఆదివాసీల దాహార్తిని తీర్చుతున్నారు.

## వడదెబ్బతో ఆటో డ్రైవర్ మృతి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ శీలం రాంప్రసాద్ వడదెబ్బతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గత వారం రోజులుగా భానుడి భగభగలు ప్రజలపై కురుస్తున్న విషయం విదితమే అదే కాక ఈ విపరీత ఎండతో పాటు ఉబ్బ ఎండ తీవ్రత ఎక్కువ అయ్యి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విపరీత ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి భద్రత కల్పించకపోవడంతో వడదెబ్బ మరనాలు పెరుగుతున్నాయి అని ప్రజలు వాపోతున్నారు. సారపాక లోని సుందరయ్య నగర్ కి చెందిన ఆటో డ్రైవర్ శీలం రాంప్రసాద్ అది ఆదివారం మరణించాడు అతనికి భార్యతో పాటు ఇద్దరు అమ్మాయి లు ఉన్నారు. అసలే రెక్కాడితే డొక్కాడని ఈ కుటుంబం ఇప్పుడు పెద్ద దిక్కును కోల్పోయారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని వారి కుటుంబంతో పాటు పలువురు కోరుకుంటున్నారు.

## ఘనంగా పుష్పాలంకరణ- పంచల వేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు






కల్లూరు మండలం మర్లపాడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీ వాస్తవ్యులు నెలకుర్తి మురళీకృష్ణ - కీర్తి దంపతుల గారాల పట్టి మహేశ్వరి ముద్దుల కుమారుడు నిఖిల్ లకు నూతన వస్త్ర అలంకరణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరి నిఖిల్ లా మేనమామలు వేల్పుల వెంకటేశ్వర్లు- నాగేంద్ర. వేల్పుల శ్రీనివాస్- అన్నపూర్ణ దంపతులు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో తాతయ్యలు- నాయనమ్మలు, అమ్మమ్మలు- తాతయ్యలు మేనత్తలు- మేనమామలు, బంధుమిత్రులు గ్రామవాసులు మహేశ్వరి - నిఖిల్ లా స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## బుసిరెడ్డి సాయంతో చెరువులోకి చేరిన నీరు... హర్షం వ్యక్తం చేస్తున్న పోచంపల్లి గ్రామస్తులు ...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

జూన్ నెలలోనే చెరువులోకి నీరు చేరిన దాఖలాలు లేని పోచంపల్లి గ్రామ మాధవరావు చెరువులోకి బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఇటీవల సొంత ఖర్చుతో పూడిక తీయించిన కాలువ ద్వారా నీరు చేరడం రైతుల్లో ఆనందోత్సవాలు నింపింది పక్కనే ప్రవహిస్తున్న శశిలేటి వాగుపై హక్కునుండి మూడు కిలోమీటర్ల కాల్వను ఇటీవల రైతుల కోరిక మేరకు బుసిరెడ్డి పాండురంగారెడ్డి కంప చెట్లను తొలగించి పూడిక తీయించారు గతంలో ఈ మూడు కిలోమీటర్ల కాలువను మరమ్మతులు చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను కోరిన ఫలితం లేకపోయింది పూడికతీతతో ఆదివారం రాత్రి గుర్రంపూడ్ మండలం తో పాటు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షానికి వాగు ప్రవహించి నీరు వేగంగా చేరడంతో 70% చెరువు నిండడంతో గ్రామస్తులు చెరువు వద్దకు ఉదయమే చేరుకొని సంతోషాన్ని పంచుకున్నారు ఈ సందర్భంగా బుసిరెడ్డి పాండురంగ రెడ్డి సేవలను గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు రైతులు కొనియాడారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ముగింపు వేడుకలు,హాజరైన.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//



నల్లగొండ జిల్లా:కేంద్రం.జిల్లా బి.ఆర్.యస్ పార్టీ కార్యాలయం.నందు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో దశాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు హాజరైననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ననల్లగొండ జిల్లా బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు,రమావత్ రవీందర్ కుమార్ నాయక్,జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు,చిరుమర్తి లింగయ్య,నల్లగొండ పార్లమెంట్ బి.ఆర్.యస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ నేతలు, నాయకులు,మహిళ నాయకురాలు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయానికి హుండీ వితరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //



చర్ల మండలం తెగడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు యల్లమందల భద్రయ్య-భద్రమ్మ మరియు వారి తృతీయ కుమారుడు కీర్తిశేషులు యల్లమందల సోమ శేఖర్ - సురేంద్రమణి గార్ల జ్ఞాపకార్ధం.... శ్రీమతి%డ%శ్రీ యల్లమందల చక్రవర్తి - అరుణ కుమారి దంపతులు సోమవారం కలివేరు గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయానికిహుండీ ని వితరణ గా అందజేశారు.

## జూన్ 6న.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యచరణ.

భువనగిరి జూన్ 3

ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన.. జూన్ 3న కార్యచరణ ఉండబోతున్నదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఇప్పటికీ అనేక మంది ఉద్యమకారులు నష్టపోయారని మరి కొంతమంది ఆర్థికంగా చితికిపోయారని వారినీ. ఆదుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన ఆమెని 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు ఇచ్చి ప్రభుత్వం మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు

## మదర్ థెరిస్సా సేవాసదనం నందు అన్న వితరణ








ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర వాస్తవ్యులు రూపానంద జిరాక్స్ రూపావతి కుమార్తె అల్లుడు సుగ్గుల సుధీర్ యామిని వివాహ మహోత్సవము సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.

సుగ్గుల సుధీర్ యామిని మీకు పెండ్లి రోజు శుభాకాంక్షలు, మీరు ఇలాంటి పెండ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో కలిసిమెలిసి జీవించాలని మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము.ఈ అన్న వితరణ కార్యక్రమంలో యామిని బాబాయిలు కేతేపల్లి నరసింహారావు పెసల మల్లేశ్వరరావు మరియు పెసల సాయి వశిష్ట పాల్గొన్నారు.సుగ్గుల సుధీర్ యామిని మీ వివాహం వార్షికోత్సవం సందర్భమును మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకుంటూ అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## అర్హులైన పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలి



నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్

ప్రజా గొంతుక జూన్ 3 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రదినిధి

అర్హులైన పేదలందరికీ ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తక్షణమే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.గత ప్రభుత్వ కాలంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్లాబ్ లెవెల్ కి వచ్చి ఆగిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని,ఇప్పటికే పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ స్థలాలు గుర్తించి పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని గత ప్రభుత్వం చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వీధి రోడ్లు,మంచినీటి సౌకర్యం,కరెంట్ సౌకర్యం,వంటి వివిధ ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వలస ఆదివాసి గ్రామాల ఆదివాసిలకు రేషన్ కార్డులు కరెంటు,మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఉన్నాయని వాటిని తక్షణమే ప్రభుత్వం అభివృద్ధి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం జ్యోతి,పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు గౌరీ నాగేశ్వరరావు,పోడియం వెంకటేశ్వర్లు,మాలోతు రావూజ,సోయం వీరాస్వామి,వూకంటి రవికుమార్,నిమ్మల మధు,గోపగాని లక్ష్మీనరసయ్య,బుగ్గా వెంకటనర్సమ్మ,డిష్ రాంబాబు,కీసరి వెంకట్రావు,దేవేందర్,బైరు ప్రసాద్,తిరుపతమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా...



కార్మిక నాయకులు చింతల నాగరాజు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పారిశ్రామిక వాడలో కొన్ని కంపెనీలకు చెందిన కార్మికులు సోమవారం కార్మిక నాయకులు చింతల నాగరాజు తన నివాసంలో కలిసారు. వారికి వారు పనిచేస్తున్న కంపెనీలలో యాజమాన్యాలు కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, కనీస వేతనము కూడా ఇవ్వటం లేదని కార్మికులు నాగరాజు కు తెలియజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ముందుగా కార్మికులందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్మికులు కంపెనీలలో ఈఎస్ఐ పిఎఫ్ కనీస వేతనం కోసము డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ డిసిఎల్ ప్రమోద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా మన కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికుల కర్షకులకు మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, శ్రీకాంత్, రెడ్డి, లక్ష్మి, రాము, అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 03/06



హనుమకొండ జిల్లా శాయంపేట మండల లో

చేనేత సహకార సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మహేష్ తెలిపారు.శాయంపేట చేనేత సహకార సంఘం ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత అనే పదాన్ని తీసివేయడానికి ప్రయత్నాలు చేసిందని అన్నారు. సంబంధిత మంత్రులను కలవకుండా కూడా చేసిందని అన్నారు. జియో ట్యా కింగ్ వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తప్పుడు గణాంకాలతో చేనేత రంగాన్ని నిర్వీర్యం చేయడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. సంఘం ఎన్నికలు 2013లో జరిగినట్లు తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నికలు జరగకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో ఉన్న చేనేత విక్రయ కేంద్రాలను తీసి వేయించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేనేత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. స్పందించిన ప్రభుత్వం కొంత బకాయిలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వంలో త్వరలోనే సహకార సంఘం ఎన్నికలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖ మంత్రిని కలిసి చేనేత సహకారం సంఘం సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం చైర్మన్ మామిడి శంకర్ లింగం, మాజీ అధ్యక్షులు బాసని చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సునీత, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# చర్ల మండలంలో పిడుగుల వర్షం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో ఆదివారం రాత్రి పిడుగులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. కొయ్యూరు గ్రామ పంచాయతీ కొయ్యూరు గ్రామంలోనే మూడు చోట్ల పిడుగులు పడ్డాయంటే అర్థం చేసుకోవచ్చు పిడుగుల తీవ్రత ఎలా ఉందో అని, పగలంతా ఎండ తీవ్రత తో అల్లాడిపోయిన ప్రజలు సాయంత్రం అయ్యేసరికి ఇలా ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి పిడుగులు పడుతుంటే ఎంజరుగుతుందో అర్థంకాక,ఎవరిపై ఏ పిడుగుపడుతుందో అని రాత్రంతా భయం గుప్పిట్లో బ్రతికారు.ఇలా ఒక్కసారిగా ఇన్ని పిడుగులు పడటం ఇదివరకు ఎప్పుడు చూడలేదని కొయ్యూరు పంచాయతీ ప్రజలు తెలియజేశారు.పడిన పిడుగులు అన్నీ తాటిచెట్ల మీదే పడటం గమనార్హం. కొయ్యూరు గ్రామ%శీ%లో చెరప.రామాదేవి ఇంటికి అతి సమీపంలో తాటి చెట్టు పై పిడుగు పడటం వలన చెరప. రాజ్ కుమార్ ఇరవై సంవత్సరాలు అనే యువకుడు షాక్ కు గురై కొద్దిసేపు అశ్వస్థతకు గురయ్యాడు.చర్ల మండల కేంద్రంలోని గణేష్ నగర్ లో నివాసాలకు సమీపంలోని తాటి చెట్టుపై పిడుగు పడింది. గుంపెనగూడెం గ్రామం వద్ద రోడ్డుకి అడ్డంగా భారీ వృక్షం పడి కొద్ది సేపు రాకపోకలకు అంతరాయం కలిగింది.రాత్రి కురిసిన వర్షానికి కొత్తగట్ల గ్రామం వద్ద ట్రాన్స్ఫార్మర్ పై విద్యుత్ స్తంభం విరిగి పడిపోయింది,ఈ ప్రభావం వలన మొత్తం ఎనిమిది స్తంభాలు పడిపోయాయి.తెల్లవారితే ఏ వార్త వినాల్సి వస్తుందో అని రాత్రంతా భయం తో ఉన్న ప్రజలు పిడుగులు అన్నీ తాటి చెట్లు మీద పడ్డాయని ఎవరికీ ఎటువంటి హాని జరగలేదని తెలిసి ఊపిరిపీల్చుకున్నారు.

## రాష్ట్ర చిహ్నంలో కాకతీయ కళాతోరణం తొలగింపుపై కేతిరెడ్డి శకుంతలారెడ్డి క్లారిటీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పులు చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న నిర్ణయం స్టేట్ పాలిటిక్స్‌లో తీవ్ర దుమారం రేపుతోంది.స్టేట్ అఫిషియల్ లోగోలో ప్రస్తుతం ఉన్న చార్మినార్, కాకతీయ కళాతోరణం తొలగించాలనుకుంటున్న ప్రభుత్వం నిర్ణయంపై ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ భగ్గుమంటుంది. కాంగ్రెస్ సర్కార్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే బీఆర్ఎస్ నేతలు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు సైతం చేపట్టారు. ఎట్టి పరిస్థితుల్లో ఎంబ్లమ్‌లో చార్మినార్, కాకతీయ కళాతోరణం తొలగించొద్దని డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పులపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి స్పందించారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో కాకతీయ కళాతోరణం తొలగింపుపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలోని మెజారిటీ ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకముందే విపక్షాలు అప్పుడే ఆందోళన చేయడం సరికాదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు రాష్ట్రం గీతాన్ని కూడా వివాదస్పదం చేయడం తగదని చురకలంటించారు. ఇక, తెలంగాణలో కాంగ్రెస్ 14 ఎంపీ సీట్లు గెలుస్తోందన్న విశ్వాసం ఉందని ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## కొంగల అడవి ప్రాంతంలో పేలిన మావోయిస్టుల మందు పాతర



## మావోయిస్టులు అమర్చిన మందు పాతరకు అమాయకుడు బలి

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 3:వెంకటాపూర్ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు,వంట చెరకు కోసం కొంగలా అటవీ ప్రాంతానికి ఐదుగురు మిత్రుల బృందంతో కలిసి వంట చెరకు కోసం ఎండిన చెట్లను నరుకుతుంటే, ఆకస్మాత్తుగా మావోయిస్టులో అమర్చిన మందు పాత్రకు అమాయకుడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. నలుగురికి ప్రాణాపాయ%శీ% నుండి బయటపడ్డారు. వారు ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారు. సంఘటన స్థలంలో మందు పాతర కోసం అమర్చిన వైర్లు ఉండడంతో ఆ ప్రాంతానికి వెళ్లడానికి గ్రామస్తులు ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు.

## మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ముగింపు వేడుకలు..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయాంలో జాతీయ జెండాను బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. అనంతరం తెలంగాణ ఏర్పాటుకు ముందు తెలంగాణ ఏర్పాడిన అనంతరం పరిస్థితులను వీడియో ఆధారంగా ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు మాట్లాడుతూ ఏ రాష్ట్రం కోసమైతే ప్రాణత్యాగాలు, ఉద్యమాలు జరిగాయో అవన్నీ ఫలించి దశాబ్దకాలంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించి, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కేసీఆర్ అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పోరేటర్లు, కౌన్సిలర్స్, డిప్యూటీ మేయర్, పాక్స్ చైర్మన్, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం....



## టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు, కార్యకర్తలకు శ్రీరామరక్ష రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కొండం రమేష్ మృతి చెందగా చనిపోయిన వ్యక్తికి బిఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం ఉండడంతో జిల్లా రైతుబంధు మాజీఅధ్యక్షులు రమణారెడ్డి,వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి తెలుపగా కార్యకర్తకు అండగా ఉంటామని తెలిపి 2 లక్షల రూపాయల చెక్కును జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వారికుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటుందని, తెలిపారు ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, యూత్ నాయకులు ఉపేందర్ రెడ్డి, జూకంటి కిష్టయ్య, పరిధి మల్లేష్, సందీప్ తదితరులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచనల మేరకు జనగామ జిల్లా లోని మాతా శిశు ఆసుపత్రిలో మహిళలకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాలతో తెలంగాణను సాధించుకుందామని, తెలంగాణ రాష్ట్రానికి కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పాల్గొన్నారు.



## గాలి వాన బీభత్సానికి లేచిపోయిన ఇండ్ల పైకప్పులు



ప్రభుత్వం తరపున సహాయం అందజేయాలని బాధితుల ఆవేదన

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 03/06

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామం లో ఆదివారం రాత్రి గాలి వాన బీభత్సానికి ఇండ్ల పైకప్పులు లేచి పోయాయి గ్రామంలో నక్క రాజేందర్ బోయిని కుమారస్వామి బోయిని రాజేందర్ వారి ఇండ్ల పైకప్పులు లేచి ఎగిరిపడి పగిలిపోయాయి వారి యొక్క నిత్యవసర సరుకులు తడిసి ముద్దగా మారాయి ఈ సందర్భంగా బాధితులు ప్రభుత్వం తరపున సహాయం అందజేయాలని విన్నవించుకుంటూ అధికారులను కోరుకుంటున్నారు.

## జవహర్ నగర్ డివిజన్లో పలు సమస్యలను పరిశీలిస్తున్న మేయర్

ప్రజాగొంతుక న్యూస్ జూన్ 03, జవహర్ నగర్ ప్రతినిధి.



మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ కి వచ్చిన ఫిర్యాదుల మేరకు పలు డివిజన్లో సమస్యలను ఏఈ రాజశేఖర్ కి తెలియజేస్తూ వాటిపై చర్యలు చేపట్టే విధంగా పర్యవేక్షించడం జరిగింది.

## పాలకులారా ప్రజల ప్రాణాలను రక్షించండి

బెజవాడ రవి డిమాండ్.



మధిర ఆర్ అండ్ బి అధికారులారా ఇకనైనా

మొద్దు నిద్ర వినండి - రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద ప్రమాదాలను ఆపండి.

మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా భాధ్యతలు నిర్వహిస్తున్న గౌరవనీయులు భట్టి విక్రమార్క ఇలాకాలో మధిర నడిబొడ్డున ఉన్నటువంటి రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద పడిన గుంటలను ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వలన పుడ్చకపోవడం తో ప్రతిరోజు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఆర్ఓబి పై వందల సంఖ్యలో జరిగిన వాహన ప్రమాదాల్లో ఎంతోమంది క్షత గాత్రులైనారని, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని బెజవాడ రవి అన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇదే నిర్లక్ష్యం చూపించిన అధికారులు ఇప్పటి ప్రజాప్రభుత్వం అని గొప్పగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో సాక్షాత్తు ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా భట్టి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో అదే అధికారులు,అదేనిర్లక్ష్యం వలన ప్రజలు ప్రతిరోజు ప్రమాదల బారినపడుతున్నారని అన్నారు.

ఒకపక్క సోషల్ మీడియా, ప్రధాన పత్రికలు ఆర్ఓబి పై జరిగే ప్రమాదాలను నివారించేందుకు ఆర్ అండ్ బి అధికారులు, పాలకులు తగిన చర్యలు తీసుకోవాలని మొత్తుకుంటున్న ఆర్ అండ్ బి అధికారుల చెవులకు వినిపించకపోవడంచూస్తుంటే ఇక్కడి అధికారులు ఎంత మొద్దునిద్రలో ఉన్నారో అర్థమౌతుందని విమర్శించారు.

ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తక్షణమే కనీస మరమ్మతులు నిర్వహించి భవిష్యత్తులో ప్రమాదాలు జరుగకుండా ఆపాలని లేకుంటే మీ మొద్దు నిద్రవీడేవరకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఆందోళనలకు పిలుపునిస్తామని బెజవాడ రవి అధికారులను హెచ్చరించారు.

## ఈ టి పి ట్యాంక్ లో పడి వ్యక్తి మృతి

ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:



జమ్మికుంట మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో గల ఎస్ఆర్కె డైరీ లో ఈ టి పి ట్యాంక్ చెక్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి ట్యాంక్ లో పడి ముజిబ్( 44) అనే వ్యక్తి మృతి. మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా నందిగామ గ్రామానికి చెందినవారు.మృతుడి భార్య ఎస్ కె కరీమ తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఆర్కె డైరీ లో నాలుగు నెలల నుండి టెక్నికల్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఈ టి పి ట్యాంక్ చెక్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి పడగా అక్కడున్న సిబ్బంది చూసి ట్యాంక్ లో నుండి బయటికి తీసి కారులో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ల గా అప్పటికే చనిపోయినాడు అని డాక్టర్ చెప్పారు అని నా భర్త మరణం పై నాకు ఎవరిపై ఎలాంటి అనుమానం లేదు అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేశారు .

## విద్యుత్ ఘాతానికి గుర్రై గేదె మృతి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..



నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం నూకల వారి గూడెం గ్రామానికి చెందిన నూకల రమేష్ గేదె విద్యుత్ ఘాతానికి గుర్రై మృతి చెందింది సోమవారం గేదెను మేపుతుండగా విద్యుత్ ట్రాన్స్ఫారం దగ్గర నైట్ కురిసిన వర్షానికి వైర్లు కిందపడి గేదెకు కరెంట్ షాట్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందింది సుమారు 60 వేల నష్టవాటిలిందని బాధితు డు వాపోయాడు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు





### పేషంట్ లకు పండ్లు అందజేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ప్రజా గొంతుక జూన్ 3 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా సోమవారం నాడు దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషంట్ లకు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పండ్లు అందజేసిన అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అనంతరం నేడు మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా దమ్మపేటలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్,ఉపాధ్యక్షులు గాజబోయిన ఏసు బాబు,రావుల శ్రీను,ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,అబ్దుల్ జిన్నా,బుడే,కాసిని శ్రీను,బలుసు గోపి,పసుమర్తి విశ్వేశ్వరరావు,పాకనాటి శ్రీను,రావూరి వీరయ్య,మండవ సత్య,మడిపల్లి పోలరావు, ఎల్ గాంధీ,కొంద్రముచ్చు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుష్పాలంకరణ- పంచల వేడుక









ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

కల్లూరు మండలం మర్లపాడు గ్రామం లో నెలకుర్తి మురళీకృష్ణ – కీర్తి దంపతుల గారాల పట్టి మహేశ్వరి ముద్దుల కుమారుడు నిఖిల్ లకు నూతన వస్త్ర అలంకరణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరి నిఖిల్ లా మేనమామలు వేల్పుల వెంకటేశ్వర్లు– నాగేంద్ర. వేల్పుల శ్రీనివాస్– అన్నపూర్ణ దంపతులు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో తాతయ్యలు– నాయనమ్మలు, అమ్మమ్మలు– తాతయ్యలు మేనత్తలు– మేనమామలు, బంధుమిత్రులు గ్రామవాసులు మహేశ్వరి – నిఖిల్ లా స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కు ఘన నివాళులు అర్పించిన జువ్వడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

దివంగత మెట్పల్లి మాజీ శాసనసభ్యులు కొమిరెడ్డి రాములు పేద ప్రజలఅభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వడి కృష్ణారావు అన్నారు.సోమవారం దివంగత కొమిరెడ్డి రాములు జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోరాములు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ కమిటీఉపాధ్యక్షుడు నయీమ్ వేగ్యారపు మురళి కటుకం చంద్రశేఖర్ కడకుంట్ల గంగాధర్ జాకి రియాజ్ సోగ్రాభి ఆనంద్ గౌడ్ పెరుమాండ్ల నారాయణ గౌడ్ తేలు రాజకుమార్ తదితరులు ఉన్నారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం

ప్రజాగొంతుక న్యూస్ జూన్ 03, జవహర్ నగర్ ప్రతినిధి.



మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి కనిపించకపోవడంతో అతని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు వాస్తవాలు ఏమిటంటే... ఫిర్యాదుదారు నూతలపాటి లక్ష్మి 1994వ సంవత్సరంలో తన వివాహం నూతలపాటి రామలింగయ్య స/వో లేట్ పెద్ద పులయ్య, వయస్సు:55 సం,, వృత్తి: ఆర్మీ రిటైర్డ్, రెండు కుటుంబాల నుండి పెద్దల సమక్షంలో వివాహం జరిగింది, వారికి ప్రస్తుతం చెన్నైలో పనిచేస్తున్న ఒక కుమార్తె ఉంది. అయితే పెళ్లయినప్పటి నుంచి భర్త మద్యానికి బానిసై ఇబ్బందులు పడుతుండగా, ఇటీవల అధిక మద్యం సేవించడం వల్ల ఆమెపై శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురవుతున్నారు. ఆమె అతనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది, దాని కోసం అతను 31.05.2024 న 08:00 గంటలకు ఎవరికీ సమాచారం ఇవ్వకుండా వారి ఇంటి నుండి బయలుదేరి కనిపించకుండా పోయాడు. కావున తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు. దీంతో 596/2024. క్ర.నెం.లో కేసు నమోదు చేశారు.

## గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ క్రీడాకారు లుగా ఎదగాలి :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

### శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు మెమొంటోలు అందజేసిన జిల్లా కలెక్టర్.

**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.**



ములుగు జూన్ 3: క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి, అంత ర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

సోమవారం డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం క్రీడా ప్రాంగణం లో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ వేసవి శిక్షణ శిబిరం లో శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మెమెంటోలు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారులను దృష్టిలో ఉంచుకొని, ములుగు జిల్లాలో 10 వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశామని వీటిలో మొత్తం 332 మంది క్రీడాకారులు శిక్షణను పూర్తి చేసుకున్నారని, వారిలో 189 మంది బాలురు, 143 మంది బాలికలకు నెలరోజుల పాటు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు.

వేసవి శిక్షణ శిబిరాలను గ్రామీణ ప్రాంత క్రీడాకారులు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారని, శిక్షణ శిబిరాలలో మెలుకువలు నేర్చుకున్న క్రీడాకారులు రాష్ట్ర మరియు జాతీయస్థాయి క్రీడలలో ప్రతిభ కనబరు స్తున్నారని, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగే విధంగా ప్రయత్నించాలని, మీ గ్రామానికి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకు రావాలని క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

అనంతరం ఇంచార్జీ జిల్లా యువజన క్రీడా అధికారి తుల రవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో వాలీబాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, టైక్వాండో, సైక్లింగ్, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, క్రికెట్ క్రీడాంశాలలో 10 వేసవి శిక్ష శిబిరాలను ఏర్పాటు చేశామని, క్రీడాకారులకు శిక్షణ అందించ డానికి 10 మంది శిక్షకులను నియమించామని, ఈ శిక్షణ శిబిరాలలో మొత్తం జిల్లా వ్యాప్తంగా 332 మంది క్రీడాకారులు పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ తుల రవి , డి పి ఆర్ ఓ రఫిక్ , ఎల్ డి ఎం రాజ్ కుమార్ హ్యాండ్ బాల్ కోచ్ పి కుమార స్వామి తదితరులు పాల్గొ న్నారు.

## తెలంగాణలో బీజేపీ గెలిచే ఎంపీ సీట్లు ఇవే..

## రిజల్ట్‌కు ముందే తేల్చేసిన సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శీను నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



లోక్ సభ ఎన్నికల కౌంటింగ్‌కు నేడు ఉదయం 8 గంటల నుండి దేశవ్యాప్తంగా కౌంటింగ్ ప్రక్రియ స్టార్ట్ కానుంది.ఇప్పటికే విడుదలై మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ దేశంలో మరోసారి ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని తేల్చేశాయి. ఇక, తెలంగాణలో మాత్రం అధికార కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ ఉంటుందని అంచనా వేశాయి. దీంతో తెలంగాణలో ఏ పార్టీ ఎన్ని ఎంపీ సీట్లు గెలుస్తుందనే దానిపై ఒక స్పష్టత రాలేదు. ఈ క్రమంలో తెలంగాణలో బీజేపీ గెలవబోయే ఎంపీ సీట్ల సంఖ్యపై ఆ పార్టీ సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శీను నాయక్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ 10 లోక్ సభ స్థానాల్లో విజయం సాధిస్తోందని జోస్యం చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు చాలా తేడా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మీద కోపంతో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని అన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కాంగ్రెస్ మీద కోపంతో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేశారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బలమైన నాయకత్వాన్ని దేశం మరోసారి కోరుకుంటుందన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలే బీజేపీని మరోసారి గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాగా, తెలంగాణలో డబుల్ డిజిట్ టార్గెట్‌గా పెట్టుకున్న బీజేపీ.. ఎన్ని సీట్లు దక్కించుకుంటుందో తెలియాలంటే ఎదురు చూడాల్సిందే.

## మాది నియంత పాలన కాదు..ప్రజాపాలన

### టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఉద్యమకారుల ఆకాంక్షలు అమలుచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి అన్నారు. ఆనాడు 12 మంది ఎంపీలు పార్లమెంట్ లో పోరాడకపోతే తెలంగాణ వచ్చేది కాదన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కాపాడటమే తమ లక్ష్యమని చెప్పారు. పదేళ్ళలో అమరవీరుల కుటుంబాలు వంచింప బడ్డాయన్నారు. తెలంగాణ అభివృద్ధి సాధనలో వారందరినీ భాగస్వామ్యం చేస్తామన్నారు. గత పదేళ్లలో కాకతీయ ఉత్సవాల ఊసేలేదన్నారు. తమ ప్రభుత్వం ఈ సంవత్సరం గౌరవంగా కాకతీయ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.తమది నియంత పాలన కాదు.. ప్రజాపాలన అని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి అన్నారు. దమ్ముతో పోరాడి సాధించాం పాలిస్తామని చెప్పారు. భారత ప్రధాని తెలంగాణ ఏర్పాటును అవహేళన చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఓ చరిత్ర అని అన్నారు. ఇప్పుడు ప్రజలు కోరుకున్న ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఉద్యమకారులకు సముచిత స్థానం ఉంటుందన్నారు.

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా పట్టుబడ్డ మరో ప్రభుత్వ ఉద్యోగి



ప్రజాగొంతుక న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి కార్యాలయం

మేడ్చల్ జిల్లా : మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులులో 45000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా ఇండస్ట్రియల్ ఏడిఈ నర్సిరెడ్డి పట్టుబడ్డారు. అతన్ని అదుపులో తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డీడీ లు తీసిన గొల్లకురుమలకు నగదు బదిలీ చేయాలి

– గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జనగామ జిల్లా కమీటి ఆధ్వర్యంలో పశు సంవర్ధకశాఖ ఎడి నర్సయ్య కి వినతిపత్రం అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



డీడీ లు తీసిన గొల్లకురుమలకు నగదు బదిలీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జనగామ జిల్లా కమీటి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పశు సంవర్ధకశాఖ ఎడి నర్సయ్య కి వినతిపత్రం అందజేశారు.అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్,జిల్లా కార్యదర్శి సాదం రమేష్ లు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణి కార్యక్రమంలో 2017 సంవత్సరంలో పంపిణికి ముందు మూడు సంవత్సరాలలో రాష్ట్రములోని గొల్లకూరుమలకు అందరికి పూర్తిగా గొర్రెల పంపిణి చేపట్టి కోటీశ్వర్లను చేస్తామని చెప్పి 7 సంవత్సరాలనుండి గొర్రెలు పంపిణి చేపడుతూనే అందులో అనేక అక్రమాలు జరిగాయని,కావునా కాంగ్రెస్ ప్రభుత్వం ఐనా డీడీ లు తీసిన వారందరికీ గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తేనే గొల్లకురుమలు ఇష్టం వచ్చిన గొర్రెలు కొనుగోలు చేసుకొని గొర్రెలను సాదుకొని కుటుంబన్ని సాదుకుంటారని గొర్రెలు ఉత్పత్తి పెంచుకుంటారని అన్నారు.గొర్రెలు పంపిణిలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని వివిధ మాధ్యమాలలో ప్రచురితం అవుతున్న నేపథ్యంలో గొర్రెల పంపిణీలో అక్రమాలను పూర్తి స్థాయిలో విచారణ జరిపి అక్రమార్కులపైన చట్టపరమైన చర్యలు తీసుకోని గొల్లకురుమలకు న్యాయం చేయాలని లేకుంటే సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలు చెపడ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీగారి యాదగిరి,గుండా వెంకటయ్య,బుమాండ్ల కుమారస్వామి,గద్ద రాజు,ఏనుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డాం గండి వృధాగా నీరు వాగులోకిపట్టించుకోని ఇరిగేషన్ అధికారులు,

ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:

చెక్ డ్యామ్ గండి పడి వృధాగా నీరు వాగులోకి పోతున్నాయని గ్రామ రైతుల ఆవేదన పట్టించుకోని ఇరిగేషన్ అధికారులని వాపోతున్నారు. వృధాగా నీరు పోతున్నాయని పలుమార్లు రైతులు సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు అని డిండి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వాన కాలంలో పంట కోసం నీరు విడుదల చేస్తే చెక్ డాం దగ్గర నీరు ఎలా నిల్వ ఉంటాయని రైతులు వాపోతున్నారు గండి కొట్టడం వలన నీరు పొలాలకు అందకపోవచ్చు అని రైతులు ఆందోళనకు గురవుతున్నారు ఇప్పుడైనా అధికారులు పట్టించుకోని చెక్ డ్యామ్ లో నీరు నిల్వ ఉండే విధంగా చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు.

# మంచిర్యాలలో ఆర్ఎంపీ, పిఎంపీల ఆవేదన

-మంచిర్యాల ప్రధాన కార్యదర్శి ముషం రమేష్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల టౌన్: మంచిర్యాల అర్బన్ మరియు టౌన్ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నుండి హైకమాండ్ ఐన తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపీ వెల్ఫర్ సోసియేషన్ కు పత్రిక ప్రకటన ద్వారా మాయొక్క సభ్యుల గొంతుకల తోడై వినిపించునది ఏమనగా నేను ముషం రమేష్ ను తెలియజేయునది ఏమనగా గత మూడు నెలలుగా మా యొక్క వైద్య వృత్తిలో ఆటంకాలు కలిగించినటువంటి నేషనల్ మెడికల్ కౌన్సిల్ వారికి తోడు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు యాంటీ క్రాకర్స్ టీం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నుండి మాపై భయభ్రాంతులకు గురి చేస్తూ మా యొక్క ప్రథమ చికిత్స కేంద్రాలకు ఎలాంటి ముందస్తు ప్రకటన ఇయ్యకుండా మాపై విచక్షణంగా తనిఖీలు చేస్తూ మమ్ములను ప్రథమ చికిత్స చేయకూడదని ఉదాహరణకు ఒక ఫిజీషియన్ రాసిన సూది గ్లూకోజ్ పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు తనిఖీ చేస్తుంటే మా యొక్క సంఘ సభ్యులైన జిల్లా రాష్ట్ర కార్యవర్గం తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ చూస్తూమొద్దు నిద్ర వహిస్తున్నారు. అందులో భాగంగా మంచిర్యాలలోని జిల్లా అధ్యక్షుడు మొండయ్య మరియు కార్యదర్శి బి శ్రీనివాసు చూస్తూ సంబరపడిపోతున్నారు. ఎందుకనగా వారికి ఎలాంటి ప్రాక్టీసు ఉండదు ఖాళీ రాజకీయం చేయడానికి పదవులను అనుభవించడానికి మాత్రమే వీరు జిల్లాకు సిగ్గుచేటయినా నాయకులు దయచేసి మన యొక్క జిల్లాలోని వైద్య సోదరులు తక్షణమే మేలుకొని సిగ్గులేని శ్రీనివాసును మరియు మొండయ్య జిల్లాలోని ఆర్ఎంపీ, పిఎంపి వ్యవస్థ నుండి బహిష్కరించి వారు మీ దగ్గరకు వస్తే గుణపాఠం చెప్పాలని నేను మరియు మంచిర్యాల అసోసియేషన్ కోరుకుంటున్నాము నేను మాట్లాడిన తర్వాత ఇకనైనా సిగ్గు తెచ్చుకొని జిల్లా నాయకత్వం ముందుకు సాగి మన యొక్క సమస్యల మీద పోరాటం చేయాలి లేకపోతే వీరు నాయకత్వం వదులుకోవాలి వ్యక్తిగతంగా భావిస్తున్నాను.



మీరు కూడా నన్ను తప్పు పట్టకండి ఎందులకనగా 1990 నుండి నేను ఈ ఆర్ఎంపి వ్యవస్థ నుంచి జీవనాన్ని సాగిస్తున్నాను. వారికి ఎలాంటి క్లినిక్ ఉండదు. వీరు రాజకీయానికి పనికి వస్తారు దయచేసి నా యొక్క మనో వేదనను మీరందరూ జిల్లాలోని ప్రతి ఆర్ఎంపి వారు హృదయానికి అందుకొని ఆలోచిస్తున్నారని నేను అనుకుంటున్నాను.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలి.

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 3:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారు లను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వ హించిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (02), ఉద్యోగాలకు సంబంధించినవి (03), పెండింగ్ బిల్లులకు సంబంధించినవి (04), ఇతర శాఖలకు సంబంధించినవి (4), మొత్తం (13) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలోని చెరువ్వులు, కుంట లు, ప్రాజెక్ట్ ల మరమత్తులు నివేదికలు వాటి ప్రస్తుత నీటి నిలువ సామర్థ్యం , పూర్తి నీటి నిల్వ సామర్థ్యం తదితర వివరాలు వెంటనే నివేదిక సమర్పించాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు పంపిణీ చేసే బియ్యం, ఇతర నిత్యవసర



సరుకులు వచ్చే మూడు నెలలకు సరి పోయే విధంగా, డీలర్లు స్టాక్ నిల్వలు సిద్ధంగా ఉంచుకోనే విధంగా చూడాలని సంబంధిత అధికారులును ఆదేశించారు.

వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల పై వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందు బాటులో ఉండాలని , మందుల కొరత లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డి ఎం సివిల్ సప్లయి రాంపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ ఓ పాణిని, డి సి ఓ సర్దార్ సింగ్ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వాజేడు మండలం కొంగల గ్రామ సమీపంలో జరిగిన,

## మందుపాతర ప్రేలుడు ఘటన పై స్పందించిన జిల్లా ఎస్పీ శభరీష్

మావోయిస్ట్ ల మందుపాతర లకి అమాయక వ్యక్తి బలి కావడం బాధాకరం.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 3: ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ తెలంగాణలో ప్రాబల్యం కోల్పోయింది.

మావోయిస్ట్ పార్టీ సిద్ధాంతాలని ప్రజలు నమ్మడం లేదు.

మావోయిస్ట్ నాయకులు తమ స్వప్రయోజల కోసం అమా యక, పేద ప్రజల ప్రాణాలు బలికొంటున్నారనీ అన్నారు.

మావోయిస్ట్ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి సాదారణ ప్రజలు రోజువారీగా తిరిగే ప్రదేశాలలో మందు పాతరలు పెడుతున్నారు.

అందులో బాగంగానే ఇల్లెందుల ఏసు అనే అమయక వ్యక్తి తన విలువైన ప్రాణలను కోల్పో యాడు.

రెండు రోజుల కింద జరిగిన మందుపాతర పేలుడు ఘటన లో పెంపుడు కుక్క బలైంది.

మావోయిస్టు పార్టీ దుశ్చర్యలకు అమాయక ఆదివాసి గిరిజన, పెద ప్రజలతో పాటు వారి పెంపుడు జంతులు బలై పోతున్నాయి.

దుశ్చర్యలకి పాల్పడిన సిపిఐ మావోయిస్టులు,వారికి సహకిరించే సానుబుతి




పరులు,మిల్లిసియా సబ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చ రించారు.

# ఘనంగా వంచ వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా , బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా పలువురు పాల్గొని శాలువాలతో సత్కరించి కేకులు కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుని వేడుకున్నట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గిద్దల రమేష్ ,చెరుకూరి శ్రీనివాస్, మహాత్మ చారి, జంగిటి నరేష్, దాచేపల్లి రాజయ్య, బోడ పట్ల ఐలయ్య, వేముల లక్ష్మణ్ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, గాని, మోహన్ రెడ్డి సిద్ధులు అఖిల్ మాల, అభి, బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జంగిలి సాయిబాబా చింతల మధు ,కృష్ణ, లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చీటకోడూరు వాగు మీద బ్రిడ్జి నిర్మించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ :

చీటకోడూరు వాగు మీద బ్రిడ్జి నిర్మించాలని మండలంలోని చౌడారం,చీటకోడూరు,మరిగడి తదితర గ్రామాల యువకులు కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు చీటకోడూర్ వాగు మీద ఉన్న కల్వర్టు ఒకవైపు కూలిపోవడం జరిగిందని ఈ సంవత్సరం భారీ వర్షాలు పడితే కల్వర్టు కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నదని,ఈ దారి గుండా 10 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారని,జనగామ మోడల్ స్కూల్,కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంకు వెళ్ళే ఏకైక దారి అని,కావునా ఎమ్మెల్యే చొరవ తీసుకుని బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి సభ్యులు యాసారపు కరుణాకర్,సలేంద్రీ కొమురయ్య,గోసుల శ్రీనివాస్, మౌనిక,రమేష్,కూరాకుల నాగరాజు,యాసారపు వెంకటేష్,ప్రవీణ్,రాజు,మధు,మునిగే రాజు,మన్నె కార్తీక్, నాగారపు ప్రవీణ్,ముక్క విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి...



- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు

సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ఆన్ లైన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ రామగిరి లోని మంథని జేఎన్టీయూ కళాశాలలో జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, 4 అసెంబ్లీ సెగ్మెంట్ ల ఈవిఎం ఓట్ల లెక్కింపు కోసం ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 81 మంది సిబ్బందిని బృందాల వారీగా ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు.

ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8 న జాతీయ మెగా లోక్ అదాలత్...

ప్రజా గొంతుక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా :




ఈనెల 8న కరీంనగర్, హుజూరాబాద్ కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని కరీంనగర్ జిల్లా న్యాయ సేవ సంస్థ అధికార సంస్థ సెక్రెటరీ కె వెంకటేష్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ భవనంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రెటరీ వెంకటేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఢిల్లీ , తెలంగాణ న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో అన్ని కోర్టు లలో జూన్ 8 న మెగా జాతీయ లోకా అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ కోర్టులో 10 బెంచులు, హుజురాబాద్ కోర్టులో మూడు బెంచీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు .ఈ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ , కుటుంబ తగాదాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ వాహనాల యాక్సిడెంట్ కేసులు, డ్రంకన్ అండ్ డ్రైవ్, పిట్టి కేసులు పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 3112 కేసులను గుర్తించామని, ఇందులో 1592 కేసులలో నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## దేవాలయాల్లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించాలి.

యాదగిరి గుట్టలో ప్లాస్టిక్ నిషేధం మంచి పరిణామం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



యాదగిరిగుట్ట దేవస్థానంలో ప్లాస్టిక్ నివారించడం హర్షించదగ్గ విషయం అని రాష్ట్ర ప్రభుత్వం యాదగిరిగుట్ట దేవస్థానంలో ప్లాస్టిక్ నిషేధించడం చాలా మంచి విషయం రాష్ట్రంలో ఉన్న అన్ని దేవస్థానాల్లో ఎండోమెంట్ సంబంధించినటువంటి దేవాలయాల్లో కూడా పూర్తి ప్లాస్టిక్ నివారించే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ దేవాదాయ శాఖ మంత్రి కి,పర్యావరణ శాఖ మంత్రి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియపరుస్తున్నామన్నారు.